بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hazrat Khalifatul Masih V, 02.05.2025 (Telugu)**

# ఘజ్వ మౌతా యుద్ధ నేపథ్యంలో
# హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత చరిత్ర ప్రస్తావన

**హజ్రత్ అమీరుల్ ముమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 02.05.2025 తేదీన – మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్, టిల్‌ఫోర్డ్, (సిర్రె) ఇంగ్లాండ్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశం**

أَشۡهَدُ أَنۡ لَّآ إِلٰهَ إِلَّا اللّٰهُ وَحۡدَهٗ لَا شَرِيۡكَ لَهٗ وَأَشۡهَدُ أَنَّ مُحَمَّدًا عَبۡدُهٗ وَرَسُوۡلُهٗ أَمَّا بَعۡدُ فَأَعُوۡذُ بِاللّٰهِ مِنَ الشَّيۡطٰنِ الرَّجِيۡمِ۔
بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ۔ اَلۡحَمۡدُ لِلّٰهِ رَبِّ الۡعٰلَمِيۡنَ۔ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ۔ مٰلِكِ يَوۡمِ الدِّيۡنِ۔ إِيَّاكَ نَعۡبُدُ وَإِيَّاكَ نَسۡتَعِيۡنُ۔ اِهۡدِنَا الصِّرَاطَ الۡمُسۡتَقِيۡمَ۔ صِرَاطَ الَّذِيۡنَ أَنۡعَمۡتَ عَلَيۡهِمۡ غَيۡرِ الۡمَغۡضُوۡبِ عَلَيۡهِمۡ وَلَا الضَّآلِّيۡنَ۔

తషహ్హుద్, తఅవ్వుజ్, ఫాతిహా అధ్యాయం పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ఉపదేశించారు.

ఘజ్వ మౌతా (యుద్ధ) ప్రస్తావన జరుగుతుండెను. దీని గురించి మరిన్ని వివరాలు ఇట్లు గలవు. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ రవాహా (రజి)కు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వీడ్కోలు పలికినప్పుడు హజ్రత్ అబ్దుల్లాహ్ (రజి) ఇట్లు వేడుకొనిరి. ఓ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం! నేను మీ పేరున గుర్తు చేసుకొను ఏదో ఒక విషయం నాకు ఆదేశించండి. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. సాష్టాంగాలు (సజ్దాలు) తక్కువ చేయబడుతున్న నగరానికి రేపు మీరు చేరుకుంటారు. కావున అక్కడ తరచుగా సాష్టాంగాలు చేయండి.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఇది చాలా గొప్ప ఉపదేశం. ప్రస్తుతం మనం నివసిస్తున్న దేశాలలో ప్రజలు దేవుణ్ణి మరచిపోయారు. ఈ కాలంలో అహ్మదీయులు తమ ప్రార్థనల వైపు చాలా శ్రద్ధ చూపవలెను. అనంతరం వారి (రజి) మనవి వలన మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. అల్లాహ్ తఆలాను స్మరించండి, అల్లాహ్‌యే ప్రతి విషయంలో మీకు సహాయకారిగా ఉంటాడు. హజ్రత్ అబ్దుల్లాహ్ వెళ్తుండగా తిరిగి వచ్చి, ఇట్లు వేడుకొనిరి. ఓ అల్లాహ్ ప్రవక్త! అల్లాహ్ ఏకేశ్వరుడు, అతడు ఏకేశ్వర వాదాన్ని ఇష్టపడతాడు. అప్పుడు వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ఓ ఇబ్నె రవాహా! ప్రశ్నలే అడుగుతుంటావా? ఇక చాలు. నువ్వు అసహాయుడిగా మారినప్పుడు అనగా 'నువ్వు పది మందికి చెడు చేసినచో కనీసం ఒక్కనికైనా మేలు చేయుము.' అనగా ఇన్ని దుష్కార్యాలకు పాల్పడిన తర్వాత కూడా అల్లాహ్ తఆలా కొరకు సత్కార్యం చేసినచో, అల్లాహ్ తఆలా భీతి మనసులో ఉన్నచో అల్లాహ్ తఆలా క్షమిస్తాడు. సత్కార్యాలు చేయువానిని అల్లాహ్ తఆలా క్షమిస్తాడు. అతని కరుణ చాలా విశాలమైనది. కావున సత్కార్యం చేయుటకు, దుష్కార్యం నుండి దూరముండుటకు సాధ్యమైనంత వరకు కృషి చేయండి. ప్రతిసారి పది పాపాలు చేసిన తర్వాత ఒక్క పుణ్యం చేయడం సబబు కాదు. మొత్తమ్మీద దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. నువ్వు ఒక్క పుణ్యమైనా సరే చేయుటకు వెనుకాడకుము. బదులుగా హజ్రత్ అబ్దుల్లాహ్ ఇట్లు వేడుకొనిరి. ఓ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం! దీని తర్వాత నేను మీతో ఎలాంటి ప్రశ్న అడగను.

హజ్రత్ అబ్దుల్లాహ్ (రజి)కు వీడ్కోలు పలికినిప్పుడు వారు రోధించిరి. ప్రజలు అడగగా వారు (రజి) అల్లాహ్ ప్రమాణం చేసి ఇట్లనిరి. నాకు ప్రపంచంతో ప్రేమ లేదు మీతో కూడా లేదు. మహా

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఒక సూక్తి చదివినట్లు నేను విన్నాను. అందులో అగ్ని గురించి ప్రస్తావన ఉంది. అగ్ని మీద పడినప్పుడు నా పరిస్థితి ఎట్లుండునో నాకు తెలియదు. అప్పుడు మీరు సురక్షితంగా మా వద్దకు తిరిగి వస్తారని ప్రజలు వారికి సంతృప్తి కలిగించిరి.

ఈ యుద్ధంలో పాల్గొంటున్న సభ్యులందరు శుక్రవారం రోజున బయలు దేరారు. కానీ మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వెనుక జుమా నమాజ్ చదివిన తర్వాత బయలు దేరుతానని హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ రవాహా (రజి) భావించిరి. వారిని చూసినప్పుడు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లడిగిరి. తన సహచరులతో బయలు దేరకుండా నువ్వు ఎందుకు ఆగిపోయావు? సమాధానంగా హజ్రత్ అబ్దుల్లాహ్ (రజి) ఇట్లు వేడకొనిరి. మీ వెనుక జుమా నమాజ్ చదివిన తర్వాత బయలు దేరుతానని నేను భావించాను. అప్పుడు వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. లోకంలో ఉన్న దానిని మొత్తం నువ్వు ఖర్చు చేసినా ఈ యుద్ధం కొరకు ఇప్పటికే బయలు దేరిన వారి శుభాన్ని నువ్వు పొందలేవు.

హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ (రజి) ఒక నిపులైన అశ్వరోహణులు. వారు కూడా ఈ యుద్ధంలో ఒక సాధారణ సైనికుడిగా పాల్గొనిరి. ఈ యుద్ధం కొరకు బయలు దేరినప్పుడు హజ్రత్ ఖాలిద్ (రజి) ఇస్లాం స్వీకరించి మూడు నెలలు మాత్రమే అగుతుండెను. ముస్లింలు బయలు దేరగానే బయలు దేరిన విషయం శత్రువులకు తెలిసినది. కావున వారు కూడా సైన్యాన్ని సిద్ధం చేయడం మొదలు పెట్టిరి. అవిశ్వాసుల సైన్యంలో సుమారు ఒక లక్ష మంది సైనికులు ఉన్నట్లు ముస్లింలకు తెలిసెను. ఈ సందర్భంన హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ రవాహా (రజి) అనుచరులకు ధైర్య నూరిపోస్తూ ఇట్లనిరి. అమరత్వం లేదా విజయం రెండు మీ కొరకు మంచివే. వీటినే ఆశిస్తు మీరు బయలు దేరారు. ఈ విషయాన్ని విని ఇబ్నె రవాహా (రజి) చెప్పింది నిజమేనని మొత్తం సైన్యం సమాధానమిచ్చెను. అనుచరులు (రజి) ముందుకు వెళ్ళినప్పుడు వారికి ముషారఫ్ పట్టణ సమీపంలో హర్కల్ సైన్యం లభించెను. అందులో రోమ్ ప్రజలు, అరబ్ ప్రజలు కూడా ఉండిరి. వారిని ముస్లింలు చూసినప్పుడు ముస్లింలు మౌతా అనే పట్టణం వైపునకు వెళ్ళిరి. ఈ ప్రాంతంతో ముస్లింలు యుద్ధ సన్నాహాలు చేసుకొనిరి. హజ్రత్ అబూహురైరహ్ (రజి) ఈ యుద్ధంలో పాల్గొనిరి. వారిట్లు తెలిపిరి. శత్రువు మా సమీపానికి చేరుకున్నప్పుడు ఇంత పెద్ద సంఖ్య, ఇంత ఉత్తమ సన్నాహాలు, అశ్వములు, బంగారం మొదలగు వాటిని ఇంతకుముందెన్నడు మేము చూడలేదు. ఇదంతా చూసి నా కండ్లు చీకటి పడిపోయాయి. అప్పుడు నాతో హజ్రత్ సాబిత్ (రజి) ఇట్లనిరి. మీరు సువిశాల సైన్యాన్ని చూస్తున్నారు. మీరు మాతో కలిసి బదర్ యుద్ధంలో పాల్గొనలేదు. మేము అక్కడ కూడా అధిక సంఖ్య వలన విజయం సాధించలేదు.

యుద్ధం మొలదైనప్పుడు భీకర యుద్ధం జరిగింది. అప్పుడు హజ్రత్ జైద్ (రజి) మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పతాకం పట్టుకొని యుద్ధం చేసి, వీరత్వంతో అమరులైరి. దాని తర్వాత హజ్రత్ జాఫర్ (రజి) ఇస్లాం జెండాను పట్టుకొని యుద్ధం చేసిరి. తుదకు వారు కూడా అమరులైరి. మరొక కథనం ప్రకారం హజ్రత్ జాఫర్ బిన్ అబూ తాలిబ్ (రజి) తమ కుడి చేతిలో జెండా పట్టుకొనిరి. అది తెగిపోయినప్పుడు ఎడమ చేతితో పట్టుకొనిరి. అది కూడా తెగిపోయింది. అప్పుడు వారు (రజి) ఇస్లాం పతాకాన్ని తమ మోచేతులతో తమ యదకు హత్తుకొనిరి. అమరులైనప్పుడు వారి వయసు 33 సంవత్సరాలు ఉండెను. అమరులైన తర్వాత వారి (రజి) పార్థివ దేహం మీద సుమారు 60 గాయాలుండెను. వాటిలోని ఒక్క గాయం కూడా వారి (రజి) వీపు మీద లేకుండెను.

వారి (రజి) అమరులైన తర్వాత ఇస్లాం పతాకాన్ని హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ రవాహా (రజి)

పట్టుకొనిరి. యుద్ధం జరక ముందే వారి (రజి) కు కొంత శక్తి లభించాలని మాంసపు ఒక్క ముక్క వారి (రజి) కి అందించబడెను. దానిలోని కొంత భాగాన్ని తినుతుండగానే ప్రక్క నుండి ఖడ్గాలు నడుస్తున్న శబ్దం వచ్చెను. వారు (రజి) తమ మనసుతో ఇట్లనిరి. నువ్వు ఇంకా ఇదే లోకంలో ఉన్నావా! అనగా యుద్ధం మొదలైనప్పటికి నువ్వు మాంసం తింటున్నావా. వెంటనే ఆ మాంసపు ముక్కను వదిలేసి వెంటనే యుద్ధంలో దూకి, వీరోచితంగా యుద్ధం చేస్తూ అమరులైరి. ఫలితంగా వారి చేతి నుండి జెండా పడిపోయెను. హ్రజత్ అబ్దుల్లాహ్ బిన్ రవాహ్ (రజి) అమరులైనప్పుడు ముస్లింలు ఘోరంగా ఓటమికి గురైరి. కనీసం ఇద్దరు ముస్లింలు కూడా కలిసి యుద్ధం చేస్తున్నట్లు కనిపించలేదు. అటువంటి ఉద్రిక్త పరిస్థితిలో ఒక అన్సారీ వ్యక్తి ఇస్లాం జెండాను పట్టుకొని, పరుగెత్తుకంటూ వచ్చి ప్రజల ముందట జెండాను నిలబెట్టెను. అనంతరం అతడిట్లనెను. ఓ ప్రజలారా! నా వద్దకు రండి! ప్రజలు అతని చుట్టు గుమికూడిరి. వారి సంఖ్య ఎక్కువైనప్పుడు వారు హ్రజత్ ఖాలిద్ బిన్ వలీద్ (రజి) వద్దకు చేరుకొనిరి. హ్రజత్ ఖాలిద్ బిన్ వలీద్ (రజి) ఇట్లనిరి. నేను దీనిని నీతో తీసుకోలేను. ఇందుకు నువ్వే ఎక్కువ అర్హుడవు. బదులుగా ఆ అన్సారి ఇట్లనెను. నేను ఈ జెండాను మీ కొరకే పట్టుకున్నాను. హ్రజత్ ఖాలిద్ (రజి) పతాకాన్ని పట్టుకొని ప్రజలను రక్షిస్తు వారిని ఒక చోట చేర్చి, ఇస్లాం సైన్యాన్ని ఒక ప్రక్కకు తీసుకెళ్ళిరి. శత్రువు కూడా అప్పుడు వారి నుండి దూరమయ్యెను. తద్వారా వారు (రజి) ప్రజలను సురక్షితంగా తీసుకొని తిరిగి వచ్చిరి. ఇబ్నె ఇస్హాక్ కథనం ప్రకారం రోముల నుండి దూరం వచ్చినందునే వారితో తప్పించుకన్నట్లయ్యెను. ఎందుకనగా అప్పుడు మూడు వేల మందిలోని రెండు వేల ముస్లింలు శత్రువుల సైన్యంలో కలిసిపోయిరి. అనగా రెండు సైన్యాలు పరస్పరం కలిసి పోయిరి. ముస్లింలను శత్రువులు పూర్తిగా చుట్టుముట్టి, నలు వైపుల చేరుకొనిరి. ఇటువంటి సంక్లిష్ట పరిస్థితిలో ముస్లింలను సురక్షితంగా తీసుకొని రావడమే విజయం అనిపించెను. హుజూరె అన్వర్ ఇట్లనిరి. విజయం కూడా అనేక రకాలుగా ఉంటుంది.

పవిత్ర ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హ్రజత్ జైద్ (రజి), జాఫర్ (రజి) మరియు అబ్దుల్లాహ్ బిన్ రవాహ్ (రజి) అమరులైన విషయాన్ని ప్రజలకు తెలిపిరి. అనగా వారి గురించి ప్రజల వద్దకు ఏదేని వార్త రాకముందే వారు సల్లం ఇట్లనిరి. జైద్ జెండా పట్టుకొనగా వారు అమరులైరి, అనంతరం జాఫర్ జెండా పట్టుకొనగా వారు కూడా అమరులైరి. తర్వాత ఇబ్నె రవాహ్ పట్టుకొనగా వారు కూడా అమరులైరి. వారి సల్లం కండ్ల నుండి కన్నీరు ప్రవహిస్తుండెను. అనంతరం వారు సల్లం ఇట్లనిరి. ఆ తర్వాత అల్లాహ్ ఖడ్గాల నుండి ఒక ఖడ్గం ఆ జెండాను పట్టుకొనెను. వారి చేత అల్లాహ్ ముస్లింలకు విజయం ప్రసాధించెను. ఆ రోజు నుండి హ్రజత్ ఖాలిద్ బిన్ వలీద్ (రజి) సైఫుల్లాహ్ (దేవుని ఖడ్గం) అనబడిరి.

హ్రజత్ ముస్లిహ్ మౌఊద్ (రజి) ఇట్లనిరి. హ్రజత్ ఖాలిద్ (రజి) ఇస్లాం సైన్యానికి నాయకత్వం వహించడం మొదలు పెట్టినప్పుడు వారు (రజి) సైన్యంలోని ముందు భాగాన్ని వెనక్కి, వెనుక భాగాన్ని ముందుకు మార్చిరి. కుడి వైపు భాగాన్ని ఎడమ వైపు, ఎడమ వైపు భాగాన్ని కుడి వైపునకు మార్చిరి. అనంతరం గట్టిగా నినాదాలు చేయసాగిరి. అప్పుడు ముస్లింలకు మరింత సైన్య సహాయం వచ్చిందని భావించి శత్రువులు వెనక్కి జరిగిరి. ఇదే అదునుగా భావించి హ్రజత్ ఖాలిద్ (రజి) ముస్లింలను రక్షించుకొని తిరిగి వచ్చిరి.

జెండా గౌరవ, మర్యాదలను ప్రస్తావిస్తు హ్రజత్ ముస్లిహ్ మౌఊద్ (రజి) ఇట్లనిరి. ఏదేని జాతి సభ్యుల హృదయాలలో జెండా గౌరవం కల్పించినప్పుడు జెండా రక్షణ కొరకు తమ ప్రాణాలను ఉన్న

ఫలంగా త్యాగం చేయవలసి వచ్చినచో త్యాగం చేయవలెననే స్ఫూర్తి వారిలో పుట్టిస్తుంది. ఎందుకనగా అప్పుడు కొంచెం కట్టె లేదా వస్త్రం ప్రశ్న కాదు. జాతి గౌరవ ప్రశ్న తెలెత్తుతుంది. అది జెండా రూపంలో వారి ముందు ఉంటుంది.

ఈ ప్రస్తావన ఇంకా కొనసాగుతుందని తెలిపిన తర్వాత హుజూరె అన్వర్ ఇట్లనిరి. ప్రపంచ సాధారణ పరిస్థితుల కొరకు ప్రార్థనలను కొనసాగించాలని సూచిస్తు ఇట్లనిరి. ప్రత్యేకంగా ఈ రోజులలో మనం పాకిస్తాన్, భారత మధ్య తెలిత్తిన పరిస్థితుల కొరకు ప్రార్థన చేయండి. అల్లాహ్ తఆలా హింసను అంతం చేయుగాక! బాధితులను రక్షించుగాక! యుద్ధాల వైపు వెళ్ళే బదులు సంధి, చర్చలతో సమస్యలను పరిష్కరించుకొనుటకు అల్లాహ్ తఆలా ప్రభుత్వాలకు సద్బుద్ధి ప్రసాదించుగాక! అంతర్జాతీయ ఒప్పందాలను గౌరవింతురు గాక! ప్రస్తుతం న్యాయం చాలా కష్టంగా లభిస్తుంది. అయినను ఇరు వైపుల సానుభూతితో వ్యవహరిస్తు దేశాల మధ్య సమస్యలను పరిష్కరించుటకు అంతర్జాతీయ సంస్థలను, మిత్రులను అల్లాహ్ తఆలా అనుగ్రహించుగాక! ఇరు పక్షాలకు అల్లాహ్ తఆలా వివేకం ప్రసాదించుగాక! యుద్ధం జరిగినచో ఇరు వైపుల నష్టం సంభవించును. ఫలితంగా సైనికులు మాత్రమే కాక పౌరులు, పీడితులు అకారణంగా మరణిస్తారు. యుద్ధాలలో మనం ఇదే విషయాన్ని ప్రస్తుతం చూస్తున్నాం. ప్రతి చోట ఇదే జరుగుతుంది. సారాంశమేమనగా ప్రపంచంలోని పీడితులందరి కొరకు ప్రార్థన చేయండి. బాహ్యంగా ప్రపంచం వినాశనం ముంగిట నిలబడి ఉంది. ఈ వినాశనం నుండి లోకాన్ని అల్లాహ్ తఆలాయే రక్షించగలడు. వీరు అల్లాహ్ తఆలా వైపు మోకరిల్లినప్పుడే ఇది సాధ్యమగును. అల్లాహ్ తఆలా వీరిని అనుగ్రహించుగాక! ప్రార్థన చేయుటకు మనందరిని కూడా అనుగ్రహించుగాక!

చివర్లో హుజూరె అన్వర్ ఒక అమరుని అనగా గౌ॥ ముహమ్మద్ ఆసిఫ్ గారు వల్దు రఫీఖ్ అహ్మద్ గారు ఆఫ్ భలేర్ జిల్లా ఖుసూర్ గారి సద్గుణాలను ప్రస్తావించి పరోక్ష అంత్యక్రియ ప్రార్థన చదివింతునని ప్రకటించిరి. అమరులైనప్పుడు వారి వయసు పంతొమ్మిది (19) సం॥లు ఉండెను. మృతుడు పుణ్యాత్ములు, విధేయులు, ధైర్యశాలి, ఉపశాఖల సేవలలో పాల్గొనువారు, బుద్ధిమంతులు, ఆదర్శవంతులు, ఖిలాఫత్ అభిమానులైన యువకునిగా ఉండిరి. మృతుని క్షమాపణ, స్థాయి అంతస్తుల పెరుగుదల కొరకు హుజూరె అన్వర్ ప్రార్థన చేసిరి.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. పాకిస్తాన్‌లో తీవ్రవాదానికి పాల్పడే వారి, జమాఅత్ వ్యతిరేకుల సాహసం పెరుగుతుంది. త్వరగా అల్లాహ్ తఆలా వారిని శిక్షించుగాక!

اَلْحَمْدُ لِلّٰہِ نَحْمَدُہٗ وَنَسْتَعِیْنُہٗ وَنَسْتَغْفِرُہٗ وَنُؤْمِنُ بِہٖ وَنَتَوَکَّلُ عَلَیْہِ۔ وَنَعُوْذُ بِاللّٰہِ مِنْ شُرُوْرِ اَنْفُسِنَا وَمِنْ سَیِّئَاتِ اَعْمَالِنَا۔ مَنْ یَّھْدِہِ اللّٰہُ فَلَا مُضِلَّ لَہٗ وَمَنْ یُّضْلِلْہُ فَلَا ھَادِیَ لَہٗ۔ وَنَشْھَدُ اَنْ لَّآ اِلٰہَ اِلَّا اللّٰہُ وَنَشْھَدُ اَنَّ مُحَمَّدًا عَبْدُہٗ وَرَسُوْلُہٗ۔ عِبَادَ اللّٰہِ رَحِمَکُمُ اللّٰہُ! اِنَّ اللّٰہَ یَاْمُرُ بِالْعَدْلِ وَالْاِحْسَانِ وَاِیْتَآءِ ذِی الْقُرْبٰی وَیَنْھٰی عَنِ الْفَحْشَآءِ وَالْمُنْکَرِ وَالْبَغْیِ۔ یَعِظُکُمْ لَعَلَّکُمْ تَذَکَّرُوْنَ۔ اُذْکُرُوا اللّٰہَ یَذْکُرْکُمْ وَادْعُوْہُ یَسْتَجِبْ لَکُمْ وَلَذِکْرُ اللّٰہِ اَکْبَرُ۔